మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY | 17.10.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+16/12 Pages: 14 +16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 133 వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence విద్యా, ఉద్యోగ సమాచారం
ప్రతి బుధవారం 8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence విద్యా, ఉద్యోగ సమాచారం
జిల్లా ఎడిషన్‌లో ప్రతిరోజూ నిపుణ ప్రత్యేక అనుబంధం




కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో జరిగిన బీజేపీ జనగర్జన సభలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతున్నప్పుడు ఖాళీగా ఉన్న కుర్చీలు

# జన గర్జనలో జనమేరి?

## ఈటల ఇలాకా జమ్మికుంటలో రాజ్‌నాథ్ సభ వెలవెల

**జమ్మికుంట బీజేపీ సభ అట్టర్‌ఫ్లాప్!**

**కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరైన సభలో జనం లేక ఖాళీ కుర్చీలే దర్శనం**

**రాజ్‌నాథ్‌సింగ్ ప్రసంగం సమయంలో ఒక్కొక్కరుగా జారుకున్న జనం**

**చేరికల కమిటీ చైర్మన్ నియోజకవర్గంలో కాషాయపార్టీకి ఘోర అవమానం**

హుజూరాబాద్/జమ్మికుంట, అక్టోబర్16 (నమస్తే తెలంగాణ): అది బీజేపీ చేరికల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం. తనకు అత్యంత పట్టున్న ప్రాంతమని ఈటల చెప్పుకొనే గడ్డ.. అలాంటి చోట బీజేపీకి ఘోర అవమానం జరిగింది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఆహ్వానించి సభ నిర్వహిస్తే జనం లేక ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. కాషాయ పార్టీపై జనం విముఖత చూపడంతో సభ వెలవెలబోయింది. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంటలో బీజేపీ నాయకులు సోమవారం జనగర్జన పేరుతో సభ నిర్వహించారు. కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిసహా స్థానిక ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొన్న ఈ సభకు జనమెవ్వరూ › 3వ పేజీలో

**● ఈటలపై కోపం.. 'బండి' దూరం!**

> ఇద్దరు కేంద్ర మంత్రులు హాజరైన జమ్మికుంట జనగర్జన సభకు బీజేపీ కీలక నేత, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ హాజరు కాకపోవడంపై ఆ పార్టీలో చర్చ మొదలైంది. బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య సఖ్యత లేదని, ఇప్పటికే వీరిద్దరూ ఎడమొఖం.. పెడమొఖంగా ఉంటున్నారని పార్టీలో చర్చ జరుగుతున్నది.

*అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత మొదటి సారిగా జరిగిన ఈ సభకు బండి సంజయ్ ఎందుకు రాలేదని పలువురు చర్చించుకోవడం కనిపించింది. కరీంనగర్ ఎంపీగా కొనసాగుతున్న బండి సంజయ్ పేరును ఏ ఒక్క నాయకుడు కూడా ఉచ్ఛరించని పరిస్థితి ఎందుకొచ్చిందని అందరూ అనుమానం వ్యక్తంచేశారు. కావాలనే బండి సంజయ్‌ని ఈటల దూరం పెడుతున్నారని ఆ పార్టీ నాయకులే చర్చించుకోవడం గమనార్హం.*

## తెలంగాణపై మళ్లీ విషం

రాష్ట్రవిభజనతో వెంటాడుతున్న సమస్యలు

మోదీ తరహాలో రాజ్‌నాథ్ వ్యాఖ్యలు

# అవి కాంగ్రెస్ కట్టలే

## తెలంగాణ ఎన్నికల కోసమే ఇద్దరు 'పెద్ద మనుషులు' సేకరించారు

- బీజేపీ మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప ఆరోపణ
- ఇది డీకే శివకుమార్ పనే: మాజీ సీఎం కుమారస్వామి
- సుపరిపాలన పేరుతో పట్ట పగలు దోపిడీ: విజయేంద్ర
- ఒక్క కర్ణాటకలోనే రూ.90 కోట్లు పట్టివేత: ఐటీ శాఖ
- ఈడీతో విచారణ జరిపించాలి: కేంద్ర మంత్రి ప్రహ్లాద్
- కాంట్రాక్టర్ల నుంచి వసూళ్ల కోసం అధికారులకు టార్గెట్
- లబోదిబోమంటున్న అధికారులు.. గవర్నర్‌కు ఫిర్యాదు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

బెంగళూరు, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు నిధులు సమీకరించే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో అధికారంలో ఉన్న తమ ప్రభుత్వానికి అప్పగించిందా? ఇద్దరు ప్రభుత్వ పెద్దలు బాధ్యతలు పంచుకొని కాంట్రాక్టర్లు, బిల్డర్ల నుంచి పెద్ద మొత్తంలో నిధులు సమీకరించారా? మూడు రోజులుగా కర్ణాటకలోని బెంగళూరులో ఐటీ దాడుల్లో పట్టుబడిన కోట్లాది రూపాయలు వీరు సమీకరించినవేనా? అంటే అవుననే ఆరోపిస్తున్నాయి ఇక్కడి విపక్ష పార్టీలు. సాక్ష్యాత్తూ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయాన్ని నిర్ధారించడం విశేషం. ఇక్కడ పట్టుబడిన డబ్బు ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు తరలించడానికి సమీకరించినట్టు సమాచారం ఉందని కేంద్ర మంత్రి ఆరోపించడమే కాకుండా దీనిపై ఈడీ విచారణ జరిపితే అసలు దోషులు బయటికి వస్తారని అన్నారు. పట్టుబడిన డబ్బులు ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు తరలించడానికి కాంగ్రెస్ › 11వ పేజీలో



బెంగళూరులో కాంగ్రెస్ నేత, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అంబికాపతి ఫ్లాట్‌లో ఇటీవల ఐటీ అధికారులకు దొరికిన నోట్ల కట్టలు

## గుజరాత్ నుంచీ డబ్బుల మూటలు

నల్లగొండ జిల్లా వాడపల్లిలో మూడు కోట్ల పట్టివేత

వ్యాపారుల ముసుగులో తరలిస్తుండగా పోలీసుల స్వాధీనం

ఇద్దరు గుజరాతీలను నిర్బంధించిన పోలీసులు › 11

## కన్నడనాట కటిక చీకట్లు

› 11

- కరెంటు కోతలతో రాష్ట్రమంతా అంధకారం
- బెంగళూరులో 4-5 గంటలపాటు కోతలు
- షిఫ్టులు మార్చుకొంటున్న ఐటీ కంపెనీలు
- పవర్ హాలిడేలు ప్రకటిస్తున్న పరిశ్రమలు
- ఎండిన పంట చూడలేక రోడ్లమీదకు రైతులు
- సిద్ధరామయ్య సర్కారుపై విపక్ష పార్టీల ఫైర్



5 60 ఏండ్ల ద్రోహ చరిత

# నయవంచనే కాంగ్రెస్ నైజం

తెలంగాణకు బద్ధశత్రువు ఎవరైనా ఉంటే అది కాంగ్రెస్ మాత్రమేననేది ముమ్మాటికీ నిజం. తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కడం ఆ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య. ఉద్యమం తలెత్తిన ప్రతిసారీ అణచివేయడమే దాని నైజం. జనాగ్రహం పెల్లుబుకి దావానలంలా మారితే నీళ్లు చల్లడమే దాని పని. తెలంగాణ ప్రజాతీర్పును సైతం నీచ రాజకీయంతో వంచించిన చరిత్ర కాంగ్రెస్‌ది. ఎన్నికల్లో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు హామీ ఇచ్చేది గెలిచిన తర్వాత చెయ్యివ్వడానికేనని ఒకటికి రెండుసార్లు రుజువైంది. తెలంగాణ అస్తిత్వ పోరాటంతో చెలగాటమాడిన కర్కశ నేతలకు కాంగ్రెస్ పుట్టిల్లు. ఇక్కడి కాంగ్రెస్ నేతలు సీమాంధ్రుల మోచేతి నీళ్లు తాగే 'జీ హుజూర్, జో హుకుం' గాళ్లుగా మిగిలిపోయారు. చరిత్రకారులు డాక్టర్ ఎంఎ శ్రీనివాసన్ వ్యాస పరంపర '60 ఏండ్ల ద్రోహ చరిత'లో 5వ భాగం 'నయవంచనే కాంగ్రెస్ నైజం' ఎడిట్ పేజీలో..



ఆ గుండెచప్పుడు

## ఆపలేం

26 వారాల గర్భవిచ్ఛిత్తికి నో

సుప్రీంకోర్టు కీలక తీర్పు

కొద్ది రోజులుగా మలుపులు తిరుగుతూ వచ్చిన కేసు › 11



## హైదరాబాద్‌లో పినాకిల్ కొత్త సెంటర్

లీజుకు 21వేల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ › 10








